ప్రభుత్వ కార్యాలయాలకు స్థలం కేటాయించాలి

- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, జూన్ 28: ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్, మండల కార్యాలయం, బస్తీ దవాఖానల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ చిన్నన్న తోటలోని రాతిబండ ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం బేగంపేటలోని వల్లభ్‌నగర్‌లో ఉండటంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదేవిధంగా మండల కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతోందన్నారు. ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని ఇప్పటికే కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశానని అన్నారు. స్థలం కేటాయించిన వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఆయన వెంట టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ రాజేందర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ విఘ్నేశ్, పరమేశ్, రమేశ్, ఖన్నగౌడ్, శ్రీనివాస్, యాదగిరి, చరణగిరి, సందీప్, రాజేందర్, అజిత్‌రావు తదితరులు ఉన్నారు.

బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం.. : ఎమ్మెల్యే మర్రి

బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. బోనాల ఉత్సవాల కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. దేవాలయాల కమిటీలు రెండు సెట్‌లు దరఖాస్తు చేసుకోవాలని, ఇందుకోసం దేవాలయాల ఫొటోలు, బ్యాంక్ అకౌంట్ వివరాలు జతచేయాలని సూచించారు. దరఖాస్తులను బోయిన్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేయాలన్నారు. వివరాలకు 9154959927, 9133999507 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

అల్వాల్ సర్కిల్ చిన్నన్న తోటలోని రాతిబండ ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు

ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి సమస్యలను వివరిస్తున్న గౌతంనగర్ కార్పొరేటర్ సునీతరామ్ముయాదవ్, కాలనీలవాసులు

నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ముయాదవ్ ఆధ్వర్యంలో పలు కాలనీల వాసులు తమ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిద్ధయ్య, నరసింగరావు, బీఆర్ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని జడ్పీకి వినతి

రామంతాపూర్,జూన్ 28 : హబ్సిగూడ డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పటేల్‌కు కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీశ్ వినతిపత్రం అందజేశారు. నాలా రీమోడలింగ్ పనులు, వర్షపునీరు ప్రధాన సమస్యగా ఉందని వివరించారు. పార్కుల సుందరీకరణ, ఓపెన్ జిమ్స్ ఏర్పాటు, యూజీడీ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఉప్పల్, జూన్ 28 : ఉప్పల్ డివిజన్‌లోని ఓల్డ్‌భరత్‌నగర్‌లో కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించి, సకాలంలో పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. ఏఈ వసంత, నాయకులు కృష్ణ,అంజయ్య, లక్ష్మణ్, సంతోష్, శ్రీను, శంకర్, మురళి పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

నేరేడ్‌మెట్, జూన్ 28: మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్, బయోటెక్నాలజీ, మైక్రోబియాలజీ సబ్జెక్టులలో అతిథి అధ్యాపక పోస్టుల భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శైలజ తెలిపారు. పీజీలో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50శాతం, ఇతరులకు 55 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. పిహెచ్‌డి, నెట్, సెట్ అర్హత కలిగిన వారికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హులైన ఆసక్తిగల అభ్యర్థులు జూలై 4వ తేది సాయంత్రం 6గంటలకు వరకు కళాశాలలోని కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని ప్రిన్సిపాల్ కోరారు. ఇతర వివరాలకోసం కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ లేదా ఫోన్ నంబర్ 9441649903 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పోటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్‌కుమార్

మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 28 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించే డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ నియామక రాత పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్‌కుమార్ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 30 నుంచి జూలై 4 వరకు నిర్వహించే రాత పరీక్షకు తగిన ఏర్పాట్లు చేయాలని, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు జరుగుతాయని చెప్పారు. అభ్యర్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్ కుమార్

ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

నేరేడ్‌మెట్, జూన్ 28: వర్షపునీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు తీయాలని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతరామ్ముయాదవ్ అన్నారు. శుక్రవారం భవానీనగర్‌లో ఇంకుడు గుంతల పనులను స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇంటింటికీ ఇంకుడు గుంతలను నిర్మించుకుంటే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల రాముయాదవ్, భవానీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి శశికుమార్, కాలనీవాసులు రామారావు, ధ్యానం, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవానీనగర్‌లో ఇంకుడుగుంతల పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీతరామ్ముయాదవ్

వానకాలం.. అధికారులు అప్రమత్తంగా ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఉపకమిషనర్ ముకుందరెడ్డి

మల్లాపూర్, జూన్ 28 : వానకాలంలో చేపట్టాల్సిన చర్యలు, బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని కాప్రా సర్కిల్ ఉప కమిషనర్ ముకుందరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన సర్కిల్ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్లలో తలెత్తుతున్న సమస్యలపై ఆయా కార్పొరేటర్లు అధికారులకు సూచించారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలను గుర్తించి రహదారులను సమాంతరంగా ఉండే విధంగా పనులను చేపట్టాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు, జలమండలి, ఐలా, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, మలేరియా, శానిటేషన్, యూబీడీ ఎలక్ట్రికల్, మాన్సూన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులు స్పాట్ అడ్మిషన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, జూన్ 28 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ, పీజీ కోర్సులకు సంబంధించి స్పాట్ అడ్మిషన్లను ఎస్సీ విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని జగద్గిరిగుట్ట సాంఘిక, సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇష్రత్ పేర్కొన్నారు. శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో బీకామ్, బీఏ, బీకామ్-సీఏ, ఎంపీసీ, ఎంఎస్‌సీఎస్, ఎంజెడ్‌సీ, బీజడ్సీ, ఎంఎస్‌డీఎస్, బీఎస్‌సీ(ఆనర్స్)కోరుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయని విద్యార్థినులు తమకు నచ్చిన గ్రూప్‌లో నేరుగా జాయిన్ కావచ్చని పేర్కొన్నారు. ఇంటర్ పాస్ అయిన ఎస్సీ విద్యార్థినులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నీట్ అభ్యర్థులకు న్యాయం చేయాలి

- పలు విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్
- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి ఎదుట ధర్నా

ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

మేడ్చల్ రూరల్, జూన్ 28: నీట్ పరీక్షను రద్దు చేసి పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్‌యాదవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, ఏఐవైఎఫ్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్ డిమాండ్ చేశారు. నీట్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘాలు, ఏఐవైఎఫ్ యువజన సంఘం ఆధ్వర్యంలో మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామ శివారులోని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇంటి ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో గ్రేస్ మార్కులు పొందిన వారి స్కోర్ కార్డులను రద్దు చేసి వారికే రీ ఎగ్జామ్ నిర్వహించడంతో అవకతవకలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నీట్ పరీక్షపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేయకుండా ఎన్‌టీఏ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. లీకేజీ బాధ్యులను శిక్షించి తిరిగి నీట్ పరీక్షను నిర్వహించాలని, ఈ విషయంపై ఎంపీ ఈటల రాజేందర్ పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు కార్తిక్, అరుణ్, శ్యామ్‌రావు, శివాజీనాయక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఆర్టీఏ కార్యాలయంలో నిరసన

ఉప్పల్, జూన్ 28 : ఉప్పల్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో శుక్రవారం అధికారులు, సిబ్బంది నిరసన తెలిపారు. ఖైరతాబాద్‌లో జేటీసీ రమేశ్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ అధికారులు, సిబ్బంది నల్లబ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు.

కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలిసిన బీజేపీ నేతలు

కీసర, జూన్ 28; కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్‌ను బీజేపీ కీసర మండల నాయకులు శుక్రవారం ఢిల్లీలో కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి కోల బాల్‌రాజ్‌యాదవ్, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షులు నల్లా వెంకట్‌రెడ్డి, భస్వరాజ్‌గౌడ్, సదానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలపై నిర్లక్ష్యం తగదు..: ఎంపీపీ

ఏదులాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్,జూన్ 28 : గ్రామ పంచాయతీలపై అధికారుల నిర్లక్ష్యం తగదని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండల పరిధిలోని ఏదులాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. పంచాయతీలపై అధికారులు నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని, దాంతో పంచాయతీల ఆదాయానికి గండి పడుతుందన్నారు. పంచాయతీల్లో జరుగుతున్న అవకతవకల పట్ల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోకపోవడంతో పంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయని పేర్కొన్నారు. అధికారులు అక్రమ నిర్మాణాలపై శ్రద్ధ వహించి పంచాయతీల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఎంపీపీ స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి, కమిషనర్ రాములు

మేడ్చల్ రూరల్, జూన్ 28: గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలో చేపట్టే అభివృద్ధి పనులపై చర్చించి ఆమోదం తెలుపుతూ తీర్మానం చేశారు. అదేవిధంగా వానాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలు, బోనాల ఉత్సవాలకు ఆలయాల్లో తగిన ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యుడు పాల్గొన్నారు.

చురుకుగా ఆలయ నిర్మాణ పనులు..

సాయి భవానీనగర్ కాలనీలో ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంద సంజీవరెడ్డి, జడిగ రమేశ్ తదితరులు

బోడుప్పల్,జూన్ 28: బోడుప్పల్ నగరపాలక సంస్థ సాయి భవానీనగర్ కాలనీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న స్ఫటిక లింగేశ్వర, సీతారామాంజనేయస్వామి దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. శుక్రవారం బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, స్థానిక నాయకులు ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. దాతలు జడిగ రమేశ్, ప్రసాద్, మహేశ్వరెడ్డి. పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ చివరిదశ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆలయ పూజారి కన్నయ్య, శ్రీధర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

గుడి నిర్మించవద్దని టౌన్ ప్లానింగ్ ఏసీపీకి వినతి

మల్లాపూర్, జూన్ 28 : మల్లాపూర్ డివిజన్ అశోక్‌నగర్ కాలనీలో ఇటీవల ప్రభుత్వ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని కాలనీవాసులు శుక్రవారం కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీకి వినతిపత్రం అందజేశారు. స్థానికంగా ఉండే రూపేందర్ రెడ్డి కుటుంబసభ్యులు ప్రజలకు సమాచారం ఇవ్వకుండా కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గుడిని ఏర్పాటు చేస్తున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

తాసీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

మేడ్చల్, జూన్ 28 : ప్రభుత్వ భూమి పరిరక్షణలో తాసీల్దార్ విఫలమయ్యారని, కబ్జాదారులతో కుమ్మకయ్యారని మండలంలోని సైదోనిగడ్డతండాకు చెందిన గిరిజన నేత ధన్‌రాజ్‌నాయక్ శనివారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సైదోనిగడ్డ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 747, 748ల్లోని 3.33 గుంటల ప్రభుత్వ భూమిలో కొందరు కబ్జాదారులు ప్లాట్లు చేసుకున్నారని, విశాలమైన రోడ్లు ఏర్పాటు చేసి, గెస్ట్‌హౌజ్‌లు నిర్మించుకున్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, నిర్మాణాలు చేపట్టినా తాసీల్దార్ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పలు మార్లు పత్రికల్లో ప్రచురితమైనా స్పందిచడం లేదన్నారు. కలెక్టర్ స్పందించి సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై, నిర్లక్ష్యంగా వ్యవహరించిన తాసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

నేడు విద్యుత్ ఉండని పాంతాలు

రామంతాపూర్,జూన్ 28 : హబ్సీగూడ గ్రీన్‌హిల్స్ కాలనీ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11.30 నుంచి 12 గంటల వరకు గ్రీన్స్‌హిల్స్ కాలనీ, బృందావన్‌కాలనీ, వసంత్ విహార్‌కాలనీ, వీవీ నగర్ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎన్. రాంరెడ్డి తెలిపారు. అదేవిధంగా ఐఎస్ఐ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 12.30 గంటల వరకు జేఎస్ఎన్‌కాలనీ, జీజీ కాలనీ, వీవీనగర్, రవీంద్రనగర్ రోడ్డునంబర్ 6 నుంచి 27 వరకు, మధ్యాహ్నం 12.30 నుంచి ఒంటి గంట వరకు జేఎస్ఎన్ కాలనీ,మహేశ్వరీనగర్,ఎస్ఎస్ నగర్, రవీంద్రనగర్ రోడ్డు 1 నుంచి 6 వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

మొక్కలు నాటిన కౌన్సిలర్, సిబ్బంది

మేడ్చల్ రూరల్, జూన్ 28: మాజీ ప్రధాని పీవీ నర్సింహరావు జయంతి, ప్రపంచ వృక్ష దినోత్సవం సందర్భంగా గుండ్లపోచంపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. మున్సిపల్ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, విద్యుత్ ఏఈ వెంకటేశ్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండాలి లక్ష్మారెడ్డి

ధర్మపురికాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, జూన్ 28 : కాలనీల సమగ్రాభివృద్ధికి కృషిచేస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని ధర్మపురికాలనీలో రూ.14 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి శుక్రవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. కాలనీల్లో సీసీ రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు నిధులు తెస్తున్నామని చెప్పారు. ప్రజల కోసం పనిచేయడానికి నిత్యం అందుబాటులో ఉంటామన్నారు. నియోజకవర్గ అభివృద్ధితోపాటు, ప్రజలకు విద్యా, వైద్యరంగాల్లో చేయూతనందిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ.. సమస్యలపై దృష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, నేతలు బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, ఏ.మహేందర్, కాలనీ అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, జగన్, వీబీ నర్సింహ, నరేశ్, శేఖర్, షహనాజ్, కిషన్, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రాపాలికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆమ్రాపాలిని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు గీతాప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్, శాంతిసాయిజెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గ్రేటర్ కమిషనర్ ఆమ్రాపాలితో మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

స్పెల్ బీ పోటీలో విద్యార్థికి బంగారు పతకం

రాష్ట్రస్థాయిలో నిర్వహించిన స్పెల్ బీ పోటీలో బోడుప్పల్ కిరణ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థి ముదిరెడ్డి అచ్యుతరెడ్డి అత్యున్నత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. ఈ మేరకు అచ్యుతరెడ్డిని స్కూల డైరెక్టర్ రితేష్‌బూరెవాలె, ప్రిన్స్‌పాల్, ఉపాధ్యాయులు, తల్లిదండులు అభినందించారు. - బోడుప్పల్

మేడ్చల్ ఆర్టీసీ డీఎం కార్యాలయం ప్రారంభం

మేడ్చల్, జూన్ 28 : మేడ్చల్ ఆర్టీసీ డిపోలో నూతనంగా నిర్మించిన డీఎం కార్యాలయ భవన సముదాయాన్ని గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, సిబ్బందికి సౌకర్యవంతంగా ఉండేలా కార్యాలయాన్ని నిర్మించామన్నారు. సంస్థను లాభాల పట్టించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సికింద్రాబాద్ రీజినల్ మేనేజర్ ఖుర్రోషాఖాన్, కూకట్‌పల్లి డివిజనల్ మేనేజర్ కవిత, ఈఈ వెంకటరమణ, డీఎం సుధాకర్,అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఏఈ స్నేహలత, రీజియన్ పరిధిలోని డిపో మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్ ఆర్టీసీ డిపో పరిధిలో శనివారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్టు డిపో మేనేజర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు ప్రజలు 9959226152 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

మల్కాజిగిరి, జూన్ 28: తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వెంకటాపురం కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. శుక్రవారం ఇందిరానగర్ మీసేవా సెంటర్ వద్ద రూ. 6 వేల సొంత నిధులతో బోర్ పంప్‌నకు మరమ్మతులు చేయించారు. కార్యక్రమంలో అనిల్ కిశోర్, సంపత్, జమేదార్, మురళి, అంజయ్య, మైవన్, సయ్యద్ మోసిన్, సత్యనారాయణ, ప్రభాకర్, సురేశ్, పాల్గొన్నారు.

అన్నదానం

కీసర, జూన్ 28 : మండలంలోని చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణగౌడ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం భక్తులకు అన్నదానం చేశారు. కీసర ఎంపీపీ ఇందిరాలక్ష్మీనారాయణ, ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్ పాల్గొన్నారు.

ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

రామంతాపూర్,జూన్ 28: మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా శుక్రవారం నాచారంలో ర్యాలీ నిర్వహించారు. సెంట్రల్ బ్యూరోఆఫ్ నార్కొటిక్స్ సూపరిం టెండెంట్ మురళీకృష్ణ, శ్రీనివాస్ ఇన్‌స్పెక్టర్స్ హేమకుమార్, మనీశ్ త్రిపాఠి, పాండె, ముఖర్జీ, సీఐ రుద్విర్‌కుమార్ పాల్గొని డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. సీనియర్ మేనేజర్ వెంకట్రావ్, తదితరులు పాల్గొన్నారు.

పనసకాయల ముసుగులో గంజాయి తరలింపు!

- వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న శామీర్‌పేట పోలీసులు

శామీర్‌పేట, జూన్ 28 : పనసకాయల ముసుగులో గంజాయి తరలిస్తున్న వాహనాన్ని శుక్రవారం రాత్రి శామీర్‌పేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సీఐ శ్రీనాథ్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది, ఎస్‌వోటీ పోలీసులు శామీర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు టోల్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. పనసకాయల లోడు చేసుకుని గంజాయి తరలిస్తున్న ఏపీ39యూయూ4550 వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ వాహనాన్ని వెంబడిస్